# జీవన సంగీతం



పి. చంద్రశేఖర అజాద్

నవల

# జీవన సంగీతం

## పి.చంద్రశేఖర అజాద్

**జీవన సంగీతం**

స్వాతి మాసపత్రిక డిసెంబర్ 1994లో ప్రచురితం

రచన:

**పి. చంద్రశేఖర అజాద్**

©    అన్ని హక్కులు రచయితవి

వెల: రూ. 100/-

ప్రచురణ:

**జానకి-అజాద్ ప్రచురణలు**

కవర్ డిజైన్:

**సుబ్బరాజు జంపన**

డిటిపి:

**శిరీష జంపన**

e-NOVEL

**చిరునామా:**
ఫ్లాట్ నెం: 909, సఫైర్ బ్లాక్,
మైహోమ్ జ్యూవెల్,
మదీనాగూడ,
మియాపూర్,
హైదరాబాద్ - 049.
ఫోన్: 09246573575
**e-mail: chazadp@rediffmail.com**
**chazadp@gmail.com**

# అంకితం



నాకు సంగీతం అంటే ఇష్టం. చిన్నప్పుడు నేను చాలా పాటలు పాడేవాడ్ని. "లేరు కుశలవుల సాటి" అని లవకుశ చిత్రంలో పాడిన పాటని ఇప్పటికీ నా మిత్రులు గుర్తు చేసుకుంటారు.

నేను వచ్చేదాకా పోటీ ముగించకుండా అలుపుతో రొప్పుతూ పాడినా నాకు బహుమతి అందించిన 'పూర్ణచంద్రరావు' మాస్టారు ఓ జ్ఞాపకం.

ఆ తర్వాత నా జీవితంలోకి సంగీతంలా నా భార్య జానకి ప్రవేశించింది. నేను సంగీతం నేర్చుకోలేకపోయాను. ఆస్వాదించలేకపోయాను. అలాంటి అవకాశాలు ఇప్పటివరకూ దొరకలేదు.

అయినా సంగీతంలో వున్న అన్ని రాగాలు మా బతుకులో వున్నాయి. నా ఫెయిల్యూర్స్‌లో- నా చిన్నపాటి విజయాల్లో- ఒక్క మాటలో 'జానకి' అనే వ్యక్తిని మినహాయిస్తే నా 'సృజనా' లేదు. ఇప్పటి అస్థిత్వం లేదు. నన్ను కోపాన్నుండి-మొండితనం నుండి కాపాడింది జానకి.

నేను రుణపడింది జన్మనిచ్చిన నా తల్లికి - జీవితాన్ని పంచుకున్న నా శ్రీమతి జానకికి.

నిరీక్షణా- రాజీపడటం ఆమె నుండి నేర్చుకున్నాను. నేర్చుకుంటూనే వున్నాను. నేనింకా రాయని ప్రేమగీతం నా 'జానకి'. అందుకే ఈ చిన్ని నవలను తనకి ప్రేమతో అంకితం చేసుకుంటున్నాను.

**- పి. చంద్రశేఖర అజాద్**

# జీవన సంగీతం

'జీవన సంగీతం' నవల స్వాతి మాసపత్రికలో ప్రచురింపబడి అప్పుడే సంవత్సరాలు అయిపోయాయి ఇటీవల 'కినిగె'లో 'ఈ–బుక్స్'గా అయినా తీసుకువద్దామని నా పాత రచనల్ని డి.టి.పి. చేయిస్తున్నాను.

నేను తొలిరోజుల్లో రాసిన రచనలు ఓ ఉద్రేకంతో, ఉద్వేగంతో రాసినవే. అప్పటికి నాకు అనుభవం రాలేదు. నేను చందమామ, డిటెక్టివ్ రచనలు తప్ప సీరియస్ రచనలు చదివింది తక్కువ. అందుకే ఇవి ఫర్వాలేదు అనుకున్న వాటిని మాత్రమే వెలుగులోకి మరోసారి తీసుకువస్తాను. అయినా దాదాపు వంద పుస్తకాలదాకా అవుతాయి. అవన్నీ అచ్చులోకి రావటం చాలా కష్టం. అందుకే ఇలా రికార్డు చేయాలనుకున్నాను. నా మిత్రుడు, యువదర్శకుడు సుబ్బరాజు అతని శ్రీమతి నాకు ఈ పనిలో సహకరిస్తున్నారు.

సాహితీ రంగంలో ఆయా కాలాల్లో అనేకానేక సమస్యలు ముందు కొస్తాయి. వాటిని ప్రతిబింబించే తీరులో ఎవరి ధోరణి వారిది. ఎవరి టోన్ వారిది. కొందరు ఓ సునామీలా విరుచుకుపడతారు. సంచలనం కలిగిస్తారు. అలాంటి వారి రచనలను విమర్శించటం ఓ పద్ధతి. నేను విమర్శకుడి కంటే సృజనకారుడిగానే వుండాలనుకున్నాను. మనం అంగీకరించని భావాలను రచన ద్వారానే చర్చకి పెట్టే విధానాన్ని నేను అనుసరిస్తున్నాను.

అప్పుడూ ఇప్పుడూ 'ప్రేమ –మోహం' లాంటి అంశాలు చర్చనీయాంశాలే. చలం నుండి ఈనాటి రచయిత్రులూ, రచయితలూ ఈ అంశాల మీద రాశారు. రాస్తున్నారు అయినా మోనాటనీ కొందరి విషయంలో అనిపించదు. ఎందుకంటే వారి జీవితానుభవాలు అలాంటివి. కేవలం వాటిని అంశాలుగా మాత్రమే తీసుకుంటే అందులో జీవం ఉండదు.

మనం ఏ రకంగా కొన్ని జీవితాల్ని చిత్రించినా అంతిమంగా జీవితం శక్తివంతమైనది. గొప్ప సంచలన విషయాలను రాసిన వారందరూ తాము కోరుకున్న విధంగా జీవించలేకపోయారు. అదో వైచిత్రి. అందుకే ఎంతటి మహానుభావులైనా రచన వేరు జీవితంవేరు అంటారు.

జీవితాన్ని నిర్మాణాత్మకంగా దర్శించేవారు త్వరపడి నిర్ణయాలకు రారు. ప్రకటించరు. తమ పరిమితులు తెలుసుకుంటారు అయితే అసలు ఎలాంటి సంచలనం లేకుండా సమాజం వుండదు. ఓ 'థాట్'ని చర్చకు పెట్టాలనుకున్నప్పుడు ఆదర్శ ధోరణి తప్పదు. ఆదర్శం ఎప్పుడూ మలయమారుతంలా వుంటుంది అని అనుకోలేం.

అయితే మనల్ని మనం నియంత్రించుకోవాలి. లేకపోతే పశ్చాత్తాప ప్రకటనలు మన కోసం సిద్ధంగా వుంటాయి. టీ.వీ. సీరియల్‌గా నిర్మించటానికి కథ కావాలన్నప్పుడు ఈ నవలను చదవటానికి గుణ్ణం గంగరాజుగారికి యిచ్చాను.

అది చదివి నవల బాగుంది. అయితే నేను ఓ పిరికివాడి కథను తీయను అన్నారు. "అసలు కథ అంటేనే ఉన్న పరిస్థితులకు ఎదురొడ్డి నిలిచే, బతుకును జయించిన వారిది అలాంటివి మనం చెప్పాలిగాని పరిస్థితులకు రాజీపడేవారి కథలు కాదు" ఇది గంగరాజుగారి అభిప్రాయం. ఆయన తనకు నచ్చిన కథలనే సీరియల్స్‌గానూ, సినిమాలుగానూ తీశారు. అందుకే ఎన్ని కష్టనష్టాలనయినా భరించారు.

అయితే జీవితం ఎప్పుడూ అలా వుండదు. 'దేవదాసు' ధీరోదాత్తుడు కాదు. అది విషాదాంతం అయినా ఇప్పటికీ పాఠకులు మరిచిపోరు. ప్రేక్షకులూ మరిచిపోరు. ఎప్పటికప్పుడు ఏదోక భాషలో ఆ కథను సినిమాగా నిర్మిస్తున్నారు.

ఈ కథలో నాయకుడు దేవదాసు లాంటివాడు కాదు. ఒకప్పుడు అంత పిరికివాడుగా వుండటానికి తర్వాత అతను ధైర్యంగా, తను సైలెంట్‌గా ప్రేమించిన 'సంగీత'ను కావాలనుకోవటానికి మధ్యన పెద్ద సమాజం వుంది. సామాజిక కారణాలున్నాయి. బతుకంటేనే రాజీపడటం. అది ఇంటి నుండి మొదలై సమాజంలోని అన్ని రంగాల్లోనూ వుంది. 'రాజీలు లేవు' 'వుండవు' అనటం వాస్తవానికి దూరం– అరుదుగా ఎవరు అలా వున్నాకూడా. ఏదొక విషయంలో రాజీపడతారు. అది ఎవరికి వారికి తెలుసు. రాజీపడటం

అనేది బలహీనతకాదు. బలం. అది మంచి మార్పులకి దారి తీస్తుంది. తీయాలి. అంతేకాదు భయంలేని వారికి దేనిమీదా నమ్మకమూ వుండదు. ఇందులో కథానాయక చెప్పేది అదే.

''అలంకారికంగా'' చెప్పే విజయగాథలు అది ప్రేమలోనయినా మరో అంశంలోనయినా ఓ కోణమే. అది ప్రారంభమే గాని ముగింపు కాదు. ఏ రచనకయినా విరామం ఉంటుంది. ముగింపు కాదనుకుంటాను.

నిన్నటి ప్రేమికుల్తో పాటు ఈనాటి యువతరం ఈ చిన్న నవలను చదివి ఆలోచించాలని నేను కోరుకుంటాను.

విభేదించటానికి ఎవరికున్న హక్కునయినా నేను గౌరవిస్తాను.

**ఆత్మీయంగా**

**–పి. చంద్రశేఖర అజాద్.**

# జీవన సంగీతం

అతను కళ్ళు విప్పార్చి సూటిగా చూశాడు.

ఎటు చూసినా ఇసుకతిన్నెలు. దూరంగా సరివిచెట్లనుండి వీస్తున్న గాలిలో సంగీతం... 'సంగీత'ం.

అతని పెదవులు మెల్లగా విచ్చుకున్నాయి. ఆ నిశ్శబ్దాన్ని భగ్నపరుస్తూ సముద్రపు హోరు. అతను చూపుడు వేలుతో ఇసుకలో రాశాడు.

"మురళీ–సంగీత".

తిరిగి తలెత్తి చూశాడు. సముద్రపు అలలు ఎగసిపడుతున్నాయి. దూరంగా ఎక్కడో సముద్రమూ, ఆకాశమూ ఏకమైన చోటును చూస్తూ మరికొద్దిసేపు కూర్చున్నాడు. ఎందుకో లేచాడు. నున్నగా మెరుస్తున్న ఇసుకగుట్టలు అందంగా కనిపించాయి. అంతలోనే వాటిని తన పాదాల్తో చిందరవందర చేశాడు.

ఎందుకో తెలీని అసంతృప్తి... ఒకచోట కూర్చోవాలనిపించదు ఏపనీ చేయాలనిపించదు. ఎందుకో తెలీని భయం. ఏదో అసంతృప్తి కాల్చేస్తోంది.

"నేనేమైనా అయిపోతానా" అనుకున్నాడు.

"అవును. ఏదో ఒకటి తేల్చుకోవాలి. లేకపోతే ఈ అశాంతిని తట్టుకోవడం చాలా కష్టం. ఇది నన్ను సంపూర్తిగా దహనం చేయకముందే పరిష్కారం కావాలి" అనుకున్నాడు.

"ఎలా? అదెలా?" అతనిలో సందేహం అంతలోనే...

ఇసుకగుట్టల మీద అలా వెల్లకిలా పడుకున్నాడు. ఆకాశం నీలంగా వుంది.

ఎవరో దిగివస్తున్న అనుభూతి. రెండు చేతులూ చాచి 'ఆమె' కదిలివస్తోంది. ఆమె సుమనోహరంగా పిలిచింది.

"మురళీ"

లేవాలనుకున్నాడు. తనకు సాధ్యంకాలేదు.

"రా... రా మురళీ" ఆమె ఆహ్వానిస్తోంది.

ఉహూఁ... తన వల్ల కావటం లేదు.

ఆమె మెల్లగా కరిగిపోతోంది. తను అలా చూస్తున్నాడు. ఆకాశం కనిపిస్తోంది.

"ఆ పాతరోజులే తిరిగివస్తే ఎంత బాగుండును" అనుకున్నాడు. అతను అలా పడుకున్నాడు. మనసు మాత్రం గతంలోకి పరుగులు తీస్తూ...

◈ ◈ ◈

మురళి చదువుకుంటున్నా, వారి మాటలు వింటూనే వున్నాడు. "నారాయణ గారూ– ఏం చెప్పమంటారు. చదువు చెప్పే పంతుళ్ళు కూడా చెడిపోతున్నారు. ఇంతకాలం మా ఆడపిల్లలను చదివించడానికి ముందుకు వచ్చే వారు కాదు. అలాంటిది జనం మారారుకదా అనుకుంటుంటే ఇది జరిగిపోయింది" అన్నాడాయన.

ఆయన ఖద్దరు బట్టలు ధరించాడు. మీసాలు పెద్దగా కనిపిస్తున్నాయి. మనిషి గంభీరంగానే వున్నాడు. అయినా ఎందుకో ఆయన కళ్ళల్లో దిగులు కనిపించింది.

"తను కుర్రవాడే. అయినా చదువు చెప్పవలసినవాడు కదా. జాగ్రత్తగానే వుంటాడనుకున్నాం. కానీ ఓ ఆడపిల్లను మాయ మాటల్తో వలలో వేసుకోవటానికి తెగించాడు. ఊరంతా వాడిని చంపుతాం అంటూ గొడవ. ముందు అల్లరయ్యేది ఎవరు... ఆ పిల్లేగా. అందుకే వారించాను. చాలామంది తిరిగి ఆడపిల్లలని బడికి పంపించటానికి భయపడుతున్నారు. ముందు బడి అనేది లేకపోయినా బాధ లేదంటున్నారు. ఏదో ఓసారి ఇలా అయిందని పిల్లల్ని చదివించకపోవడం మూర్ఖత్వం అనిపించుకుంటుంది. అయినా ఎవరి భయాలు వారివే. అందుకే ఈ విషయంలో నేను చాలా శ్రమపడవలసి వచ్చింది" అని ఆగాడు.

అప్పటికీ నారాయణ ఏమీ మాట్లాడలేదు.

"మాష్టారూ! ఇంక విషయంలోకి వస్తున్నా. మిమ్మల్ని మా ఊరు తీసుకు వెళ్ళటానికే నేను వచ్చాను. ఇది మా ఊరి మంచికే జరుగుతుందని నేననుకుంటున్నా. మీలాంటి మాస్టారుంటే మా పిల్లల్ని మీ దగ్గరొదిలేసి ఊపిరి పీల్చుకుంటాం. అందుకే నా మాటను కాదనకండి"

"కానీ ఇప్పటికిప్పుడు ఎలా?" అన్నాడు నారాయణ.

"మాస్టారూ! నాకు తెలుసు. మీరేం ఆలోచించొద్దు. నేను అన్ని విషయాలూ ఆలోచించుకునే వచ్చాను. మీ కుటుంబం విషయంలో ఎలాంటి ఆలోచనా వద్దు. నాది లంకంత కొంప. దానికి తోడు పెంకుటింట్లో పనికిరాని సామాను సర్దాం. అది మీరుండటానికి పనికొస్తుంది. పిల్లలకి బడి విషయంలో ఇప్పట్లో ఆలోచించాల్సిన పనిలేదు. నాకు పాడి వుంది. దొడ్లో కూరగాయలు పండిస్తున్నాం. ఇంకా మా ఊర్లో ఓ మాస్టారి బాగోగులు చూడటానికి ముందుకొచ్చేవారు చాలామంది వున్నారు. మీ పిల్లలు పై చదువులకి వెళ్ళేంతవరకూ అక్కడే వుండొచ్చు. మీకే లోటూ రాకుండా చూసుకుంటాం. ముందు మా దగ్గరకు రావటానికి మీరు అంగీకరించండి. ఆ తర్వాతి విషయం నేను చూసుకుంటాను" అన్నాడు.

"నేను కొంచెం ఆలోచించుకుని చెబుతాను ధర్మారావుగారూ" అన్నాడు.

"మీ ఇష్టం. ఎక్కువ ఆలస్యం చేయకండి" అన్నాడాయన లేస్తూ.

నారాయణ ఆయన్ని పంపించాక ఆలోచిస్తూనే ఇంటి లోపలికి వచ్చాడు.

"ఏమిటండీ ఆయనొచ్చారు" అంటూ వచ్చింది సీతాదేవి.

"వాళ్ళ ఊర్లో ఓ కుర్రమాస్టారు ఆడపిల్లల విషయంలో గొడవ చేశాడంట. మనల్ని రమ్మని గొడవ"

"అయినా వాడికదేం పోయేకాలం"

"కలికాలం"

"ఇంతకూ మీరేం నిర్ణయించుకున్నారు?"

"అదే ఆలోచిస్తున్నా. నీ సలహా చెప్పు"

"ఇప్పుడు రమ్మంటే కుదురుతుందా?"

"మనకేముందని- ఓ ఇల్లా? పొలమా? ఎక్కడయినా చేయాల్సిన పని అదే. ధర్మారావుగారు చాలా మంచివాడు. ఆయన నమ్మితే ప్రాణం ఇస్తాడు. ఉండటానికి ఇల్లు దగ్గర్నుండి అన్నీ ఇస్తానంటున్నారు. వెళ్తే బాగానే వుంటుంది"

"మరింకేమిటి ఆలోచన"

చదువు ఆపి ఆసక్తిగా చూశాడు మురళి.

"ఏం లేదు. ఆయన మంచివాడే. కానీ మోతుబరి రైతు. ఏమైనా తేడా వస్తే మాత్రం ఆయన విశ్వరూపం చూడాల్సివుంటుంది"

"ఏం తేడా వస్తుంది?"

"వస్తుందని కాదు. మాటవరసకి చెబుతున్నా"

"అదికాదు. మనకి ఇద్దరు మొగపిల్లలున్నారు. వాళ్ళింట్లో ఆడపిల్ల వుంది"

"అయితే"

"మాటవరసకి చెబుతున్నా"

"ఏమిటండి మాటవరసకి చెప్పేది. మనకి మాత్రం అమ్మాయిలేదా? అయినా మీకు ఇష్టం లేకపోతే రానని చెప్పండి. అంతేగాని ఈ ఆలోచనలేం బాగుండలా" అంది

"అది కాదు సీతా. ఆ ఊర్లో అన్నీ బాగుంటే మనం అవసరంలేదు. మనల్ని కావాలని తీసుకువెళ్తున్నారంటే మనం ఎంత ఆలోచించాలి. ఎంత ఆదర్శంగా వుండాలి. మనమేకాదు మన పిల్లలూ వుండాలి. ఉండరని కాదు నా ఉద్దేశం. మనం చాలా దూరం ఆలోచించాలి"

"ఆలోచించండి. నేనయితే ఒకటే చెప్పదలుచుకున్నా. ఇప్పటివరకూ వాళ్ళు మన పిల్లలుగానే వున్నారు. మనం పెట్టింది తిన్నారు. మనం ఇచ్చిన బట్టలు కట్టుకున్నారు. అంతేగాని మాకు అది కావాలి ఇది కావాలని అడగలేదు. అలా అనుకుంటే ఈ సంసారం చేయటం నావల్ల అయ్యేది కాదు. ఇంక రేపంటారా– ఆ సంగతి నేను చెప్పలేను. వాళ్ళని కన్నాను కాబట్టి రేపుకూడా ఇలానే వుంటారు అని నా వరకు నేను అనుకుంటా" అంది.

ఆమెకేసి కొంచెం సేపు చూసి చిరునవ్వు నవ్వాడు. "అయితే వెళ్దాం అంటావా?"

"నేననటం లేదు. మీవెంట నడవవలసిన వాళ్ళం"

"ఈ ఊరితో మనకి ఋణం తీరిపోతుంది"

"పోనివ్వండి. ఎవరికి మాత్రం ఏది శాశ్వతం. మనిషే శాశ్వతం కాదు" అంది సీతాదేవి.

నారాయణ తలూపాడు. మురళి తిరిగి చదువులో మునిగిపోయాడు.

◈ ◈ ◈

ఆ రాత్రి పిల్లలిరువురినీ పిలిచాడు నారాయణ.

మురళితో పాటు రఘురామ్ వున్నాడు. రఘురామ్ చిన్నవాడు.

"చూడండి. మీకూ విషయాలు తెలియాలి. మీరూ పెద్దవారవుతున్నారు. మీ తాతలు సంపాదించింది మనకేం మిగల్లేదు. నేను తెచ్చేది అంతంతమాత్రంగానే సరిపోతుంది. మీరు మగపిల్లలు. ఏదో రకంగా బతుకుతారు. కానీ మీకో చెల్లెలుంది. తనకు పెళ్ళి చేయాలి. ఈ దేశంలో ఊరికినే వచ్చి పెళ్ళి చేసుకుపోయేవారెవరూ లేరు. అందుకు చాలా డబ్బులు కావాలి. ఇదంతా చెబుతున్నానంటే మీ ఇద్దరినీ చదువులు మాన్పించి చెల్లెలి పెళ్ళికోసం డబ్బులు సంపాదించమని కాదు. తను చిన్నపిల్ల. అయినా ఆడపిల్ల చూస్తుండగా ఎదుగుతుంది. మీ మనసులో ఈ విషయాలన్నీ ఎప్పుడూ గుర్తుండాలనే, ఈ విషయం చెబుతున్నా. వింటున్నారా?"

ఇద్దరూ తలలూపారు.

"ధర్మారావుగారు నాకు తెలిసినవారు. మోతుబరి రైతు. తమ ఊరికి మనల్ని రమ్మని ఆహ్వానించారు. అందుకు కారణం అక్కడి కుర్రమాస్టారు చేసిన నిర్వాకం. మనం వెళ్తే ట్యూషన్లు కూడా ఆయనే ఏర్పాటుచేయించి పెడతాడు. మిగతా అన్ని విషయాల్లో మనకు ఆధారంగా వుంటాడు. మనం చేయవలసింది ఆయనకి కృతజ్ఞత చూపించడం. ఆయనకే కాదు ఆ ఊరికి. మీరు నా పిల్లలు. నారాయణ మాస్టారి పిల్లల గురించి మరొకరు వేలెత్తి చూపించకూడదు. అంటే మీరు వంచిన తల ఎత్తకూడదు. నిప్పులా వుండాలి. మీరూ పెద్దవాళ్ళవుతున్నారు. ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో ఎంత జాగ్రత్తగా వుండాలో వేరే చెప్పనవసరంలేదు. అంత జాగ్రత్తగా వుంటారా?"

తిరిగి ఇద్దరూ తలలూపారు.

"తలలూపటం కాదు. ఆ ఊరివాళ్ళు ఎంత మంచివారో, అంత మూర్ఖులు. అవసరమైతే మనుషుల్ని గల్లంతు చేయగలరు. పోలీసులన్నా, కోర్టులన్నా భయం లేదు. ముందు మనమందరం ఎప్పుడూ గుర్తుపెట్టుకోవలసిందేమిటంటే, భుక్తికోసం మనం ఆ ఊరు వెళ్తున్నాం. మనకంటూ ఓ ఊరున్నా అక్కడ మనవంటూ ఏమీ లేవు. ఎక్కడ మనం వుంటున్నామో అదే మన ఊరు. అందుకే మళ్ళీ చెబుతున్నాను. మీరు మంచిగా వుంటే నాకు మంచిపేరు వస్తుంది. మీరు దరిద్రపు పనులు చేస్తే 'ఫలానా నారాయణ పంతులు'గారి పిల్లలు ఇలా చేశారంటారు. అర్థమయిందా?"

తలలూపారు.

"ఏరా మురళీ నీకే చెప్తున్నాను"

"అర్థమైంది నాన్నగారూ"

"ఇంటికి పెద్దవాడివి. ఇంకా రెండు సంవత్సరాలలో కాలేజీ చదువులకు వెళ్తున్నావ్. అందుకే చెబుతున్నా. ఆడపిల్లంటే నిప్పు. ముట్టుకోవాలని ప్రయత్నిస్తే కాలిపోవడమే. సరేనా?"

"అలాగే " అన్నాడు మురళి.

◈ ◈ ◈

"ధర్మారావుగారికి ఇద్దరు పిల్లలంట. ఓ అబ్బాయి, ఓ అమ్మాయి. అమ్మాయి పేరు సంగీతట. అబ్బాయేమో రాజారావు. అమ్మాయే పెద్దది. తనేమో ఏడో తరగతి చదువుతోంది. తమ్ముడేమో అయిదు" అంటూ చెల్లి చెబుతుంటే మురళి ఆపేయ్ అని అరవాలనుకున్నాడుగానీ నోరుపెగల్లేదు.

"సంగీత... సంగీత" తనకు తెలియకుండానే మౌనంగా పెదవులు ఆ మాటను ఉచ్ఛరించాయి. ఎందుకో శరీరం జలదరించింది. వెంటనే పుస్తకం చేతిలోకి తీసుకున్నాడు. చదవటానికి విశ్వ ప్రయత్నం చేశాడు. తనవల్ల కావటంలేదు. ఆ పుస్తకంలో ఓ అస్పష్టమైన ఆకారం కనిపిస్తోంది. అదో 'స్త్రీ' చిత్రం. అందులోనూ పదహారు నిండని ఓ ఆడపిల్ల ముఖం. కళ్లు మూసుకున్నా అంతే. ఓ అస్పష్ట రూపం.. అంతలోనే ఎర్రగా కాలిన నిప్పుకణికె. అందులోనుండి విరజిమ్ముతున్న సన్నటి పొగ...

'కాల్తుంది... కాల్తుంది' ఎవరో అరుస్తుంటారు. ఎవరెవరో హెచ్చరిస్తుంటారు.

అలా లేచి బయటకు వడివడిగా అడుగులు వేస్తే– అవలా ఏటి చెంతకు దారి తీస్తాయి. పెద్ద ఏరు... తీరంలో నీటి అలల తాకిడికి కదిలే పడవలు. దూరంగా గట్ల మీద పచ్చగా కనిపించే చెట్ల సముదాయం. ఎటుచూసినా అంతే పచ్చదనం.

అలా పడవమీద వెళ్ళి ఆ ఇసుకతిన్నెలమీద కూర్చుంటే... ఏమౌతుంది?

అమ్మో – ఇంకేమైనా వుందా? నారాయణ మాస్టారి పిల్లలు అలా కూర్చుంటే ఏమనుకుంటారు? అందులోనూ ఈ ఊరు వచ్చింది తింటానికి లేక. ఈ ఊరిపట్లా, ఈ జనంపట్లా కృతజ్ఞతతో మాత్రమే వుండాలి. అంతేగాని అందాలు, ఆడపిల్లలూ– మరోటంటే కుదరనే కుదరదు. ఆలోచనలు... భయాలు.

అందుకే మురళి తలపైకెత్తడు. వంచిన తల తిరిగి బడిలోనో, ఇంటిదగ్గరో ఎత్తటమే. ధర్మారావుగారి గురించి తన నాన్న చెప్పిందంతా నిజమే. వారింట్లోనే వుండటం. పెంకుటిల్లు చాలా విశాలంగా వుంది. అందులో చాలా సామాన్లను

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Jeevana+Sangeetam**

* * *